"రా నురాను ఈ మగాళ్లలో నిరంకుశ ధోరణి పెరిగిపోతోంది అప్పాయమ్మగారూ!" అంది ఆండాళ్లు.

అప్పాయమ్మ ఐలెండ్ మహిళామండలిలో చేరాకా తన పేరును రాధారాణిగా మార్చుకుంది. తానెంత ఆ మహిళా మండలి వైస్‌ప్రెసిడెంట్ అయినా ఎదుటివారి స్టేటస్ గమనించకుండా ఆండాళ్లు అప్పాయమ్మని పాతపేరు పెట్టి పిలవడంతో ఆమెకు అహం దెబ్బతింది. రూపాదేవి అని పిల్చి తగలడదేమిటి

"ఇదిగో ఆండాళమ్మగారూ! నిన్న మొన్నటినుంచి చూస్తున్నాను మీ వరస. రూపారాణి అని పిలవడానికి నోరు తిరగకపోతే 'రూప' అనో 'రాణీ' అనో పిలవవచ్చుగా. బొత్తిగా సంస్కారం లేకుండా మరీ నాటుగా పాతపేరు పెట్టి అప్పాయమ్మని, చిప్పాయమ్మని మనల్ని అవమానించడం బాగాలేదు. ఇటుమీదట మీ ట్రీట్‌మెంట్ ఇలాగే అఘోరిస్తే నే వెళ్లి 'సరయూ మహిళామండలిలో' జాయిన్ అయిపోతాను. ఆ.." అంది మూతి మూడు వంకర్లు తిప్పుతూ.

ఆండాళ్లు కంగుతింది. అసలే ఐలెండ్ మహిళామండలి సభ్యుల కొరతలో రోజురోజుకూ చతికిలపడిపోతోంది. ఊళ్లో ఇప్పటికే పది మహిళామండలులు ఉన్నాయి. దేని ప్రత్యేకత దానిదే. తమ మహిళామండలిలో సభ్యులు 33మంది ఉండేవారు. కొందరు సభ్యురాండ్ర భర్తలు ట్రాన్స్‌ఫర్లు అవడంతో సంఖ్య పాతికకు పడిపోయింది.

జరిగిన పొరపాటు సరిదిద్దుకుంటున్నట్టు ఆమె

"అదికాదండీ...అప్పాయమ్మగారూ! సారీ రాణీగారూ! నేను కావాలని అలా పిలవలేదండీ! పాతఅలవాటు ప్రకారం పిలిచాను. మరోలా అనుకోకండి" అంది.

"ఇట్స్ ఆల్‌రైట్ ఆండాళ్లుగారూ! అన్నట్టు ఆదివారం గార్డెన్ పార్టీ పెట్టుకుందాం అన్నారు. దాని గురించి ఏమిటాలోచించారు" అంది రూపారాణిగా పేరు మార్చుకున్న అప్పాయమ్మ.

"పార్టీ గురించే ఆలోచిస్తున్నా! పేరుకు నేను వైస్‌ప్రెసిడెంట్‌నైనా, మన మహిళా మండలి ప్రెసిడెంట్ గాయత్రిగార్ని రానివ్వండి. దాని గురించి డిస్క చేద్దాం!" అంది ఆడాళ్లు.

"బాగుందండీ మీరు చెప్పేది. అయ్యేచ్చేదాకా అమావాస్య ఆగు తుందా! ఆవిడ..నేను పేరుకు ప్రెసిడెంటునని చెబుతూ అన్నీ మీమీదే పెట్టి జరిపించేస్తుంటుంది కదూ. పది మీటింగుల్లో ఆరి టికి వచ్చింది. లింగులింగుమంటూ ఓ టూమ్రీ కాలేజీకి ఈవి ప్రిన్సిపాల్. అంత సాగకపోతే ప్రెసిడెంట్ పదవికి రాజీనా చెయ్యకూడదేమవిటి. దేశం అంత గొడ్డుపోలేదుగా!" అంటూ వి క్కుంది రాణి. కొద్దిసేపటికల్లా ఐలాండ్ మహిళామండలి ప్రె డెంటు గాయత్రి ఆటో దిగింది.

అదే సమయంలో తన ఓల్డ్ ఫియెట్‌కారులో వచ్చి హిట్ల రాంబాబు భార్య వనజ దిగింది. ఆమె నోట్లోంచి అప్పటికే మాని చంద్ గుట్కా వాసన గుప్పున వస్తోంది. హిట్లర్ రాంబాబు ఎ టిపో, మొదటి భార్య చనిపోయింది. ఆవిడకి పిల్లలు లేరు. నల్ల ఎనిమిదోఏట ఆమెను రెండో కళత్రంగా చేసుకున్నాడు, రావడమే తడవుగా ప్లేయింగ్‌కార్డ్స్ ఆడే టేబుల్ దగ్గరకెళ్లి కూర్చుంది. వనజ భయంకరమైన పేకాట పిచ్చి. రూపారాణి కూడా అటువెళ్లి హ్యాం బ్యాగ్‌లోని డబ్బు తీసి బయటపెట్టింది. గాయత్రి, ఆండాళ్లు కూడ ఆటకు తోడు కలశారు. మరో ఇద్దరు ముగ్గురు సభ్యులు వచ్చి క్యారమ్స్ ఆడసాగారు. వనజ కత్తెరి వేసి, పేకలు కలిపి క చెయించి ముక్కలు పంచసాగింది. నలుగురూ ఓ అరగంట పేకా ఆడారు. మధ్యలో టీలొస్తే తాగారు. క్లబ్ వైస్‌ప్రెసిడెంట్ ఆండాళ్లుకు తలపోటొస్తే నేనెళ్లొస్తానని కారణం చెప్పి అక్కడి నుండి బయట డింది. అప్పుడు మరో మెంబరు మోపెడ్‌మీద వచ్చి ఆటలో క

# ఐలెండ్ కపుల్

**డా॥ మంతెన సూర్యనారాయణరాజు**



సింది.

వనజ ఎన్ని గుట్కా పేకెట్లు నమిలి ఎంత జాగ్రత్తగా ఆడినా తెచ్చిన ఐదువేల రూపా యలూ పోయాయి. ఎప్పుడూ ఆమెది గెయిన్ హేండ్. మతిపోయినట్టు అనిపిం చింది వనజకు. ఇంటికెళ్లాలని అనిపించ లేదు. టైం ఆరుంపావయింది. మొత్తంమీద తిరిగి గేమ్ ఆడి గెలవాలనే పట్టుదలతో

"మీరు ఆడుతూ ఉండండి. పదినిమిషాల్లో వచ్చేస్తాను" అని చెప్పి కార్లో బయల్దేరి సేట్ కొట్టు దగ్గర ఆగింది. చిరునవ్వుతో లోని ఆమెను ఆహ్వానించాడు సేట్. వెంటనే చేతి నున్న రెండుగాజులు తీసి పదివేలు కావాలి అంది. అతను ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేసి క్యాష్, పదివేలు అన్నీ వెయ్యినోట్లు ఆమెకి చ్చాడు. వనజ భర్త హిట్లర్ రాంబాబు మంచి టెన్నిస్ ప్లేయర్. వయస్సు ఏభైయ్యేళ్లయినా అంత వయసున్నట్టు కనిపించడు. రాత్రి తొమ్మిదింటిదాకా ఇంటికి తిరిగిరాడు. వస్తూ వస్తూ ఫుల్‌గా ఏ స్కాచ్ విస్కీనో తాగి మరీ వస్తాడు. ఈ మధ్యే మారుతి థవుజండ్ కొని

పాతకారు ఫియట్ భార్యకిచ్చేశాడు.

రాత్రి పన్నెండు గంటలదాకా వనజ కార్డ్సు ఆడింది. అప్పటికే పదివేలలో తొమ్మిదివేల ఐదువందల రూపాయులు పోగొట్టుకుంది. మిగిలింది ఐదువందలు. గాయత్రి, రూపారాణి చెరో ఏడేసివేలు గెలుచుకున్నారు. పిచ్చిపట్టినదానిలా ంది వనజ పరిస్థితి. అప్పటికే ఆమె భర్త భార్య సెల్ ఆఫ్ చేసి ఉంచడంతో లాండ్‌ఫోన్‌కి క్లబ్బుకి మూడుసార్లు రింగిచ్చాడు. ప్రతిసారి అటెండర్‌చేత వచ్చేస్తున్నానని చెప్పించింది. నాలుగోసారి అటెండర్ తలుపులు ఫోన్ ఎత్తింది. రాంబాబు గొంతు కర్కశంగా ఉందీసారి. వెంటనే తాను బయల్దేరి వస్తుందా. లేక నన్నే అక్కడకి బయల్దేరి రమ్మంటుందో కనుక్కోమని అరిచాడు. భయపడుతూ వెళ్ళి తలుపులు ఆ వార్త వనజ చెవిలో వేసింది. ముసిముసిటితో క్రిందిపెదవి కొరుక్కుని

"ఏవిటో ఆ మగాళ్లకి ఆడాళ్లంటే బలే అలుసులాగుంది. ఒక్క రోజు ఆడది దగ్గరలేకపోతే బతకలేరు" అంది.

ఆమెకి చాలా అలసటగా ఉంది. దానికితోడు తలపోటు ప్రారంభించింది. కొద్దిరోజులుగా సరిగ్గా నిద్రపట్టక వనజ నిద్రమాత్రలు వాడటం అలవాటు చేసుకుంది. "వస్తానర్రా!" అని స్లీపింగ్ టాబ్లెట్ మింగి పేక్షు తాగింది. పదినిమిషాల్లో ఇంటికెళ్లి మత్తు పనిచేసే టైంకి భోజనం కానిచ్చి మంచం ఎక్కేయవచ్చుననే ఆలోచన ఆమెది.

అటెండర్‌కి రెండువందలిచ్చి రూపారాణి

"టెన్ మినిట్స్ ఆగండి. నలుగురికీ పలావు పేకెట్లు, డ్రింక్స్ తెప్పిస్తున్నా"అంది. ఆమె వెళ్లినంత వేగంగానే తిరిగి వచ్చేసింది. అంతా సుష్టుగా పలావులు మెక్కారు. డ్రింకులు తాగారు. అప్పటికే వలనజ శరీరం వశం తప్పుతోంది. వస్తానని చెప్పి వెళ్లి కారు స్టీరింగ్ ముందు కూర్చుంది. గుట్కా పాకెట్ చించి నోట్లో పోసుకుంది. కళ్లు వాలిపోతుండగా కారు స్టార్ట్ చేసి పోనివ్వసాగింది.

భార్య ఎంతసేపటికీ రాకపోవడంతో పీకలదాకా తాగకపోయినా హిట్లర్ రాంబాబుకి అనుమానం కలిగింది, వెంటనే తన కారుమీద వనజాన్వేషణకి బయల్దేరాడు. ఆ దంపతుల పరిస్థితులు ఇంచుమించు ఒకేలాగా ఉన్నాయి. అటునుంచి ఆయనగారి కారు, ఇటునుంచి వనజ కారు హైవే టర్నింగ్ తిరుగుతుండగా, ఒకదానిని మరోటి అనుకోకుండా ఢీకొని ముద్దులాడుకున్నాయి. వనజ కారు బాగా డేమేజ్ య్యింది. మత్తు వదిలినట్టయింది. ఎంత తాగినా కంట్రోల్ కెపాసిటీ ఉన్న రాంబాబు కారు ఫ్రంట్ లైట్స్ మాత్రమే బ్రద్దలయ్యాయి. ఫ్రంట్‌లో ఉన్న స్టీల్‌గార్డ్ చాలావరకు కాసింది. చుట్టూ జనం కొద్దిగా మూగారు. అదీ సెకెండ్ షోకి వెళ్లి వస్తున్న మనుష్యులే. పోలీసుస్టేషన్ దగ్గరలో ఉండటం వల్ల విషయం తెలిసిన వాళ్లూ అక్కడికి వచ్చారు. ఎస్.ఐ ఆమె పేరు అడిగితే వనజ అని చెప్పి, భర్త పేరు అడిగితే సిగ్గుపడుతూ హిట్లర్ రాంబాబు గారు అంది ఎదురుగా ఉన్న వ్యక్తి పేరు అడగ్గానే నాపేరు హిట్లర్ రాంబాబు అన్నాడు. ఎస్.ఐ ఆ ఇద్దరినీ మార్చి మార్చి చూస్తూ జుట్టు పీకేసుకున్నాడు. టెన్షన్ తట్టుకునే ఓపిక నశించి

"తల్లీ! ఈయన ఆయనేనా" అని అడిగాడు సందేహనివృత్తికోసం.

దగ్గరదగ్గరగా వెళ్లి ఒకళ్లముఖం ఒకళ్లు పోల్చుకున్నారు.

"ఎస్ఐ గారూ! వీరే మావారు హియీజ్ మై ఓన్లీ హజ్బెండ్" అంది వనజ. రాంబాబు కూడా భార్య భుజం మీద చెయ్యి వేస్తూ

"సర్ షియీజ్ మై వోన్లీ వైఫ్" అన్నాడు. అక్కడ జరుగుతున్న సీన్ చూసిన వాళ్లూ, పోలీసులూ ఆ భార్యాభర్తల్ని మార్చిమార్చి చూస్తూ ఏవిటీ పరిస్థితి అంటూ హాశ్చర్యపోయారు. ఎస్.ఐ

"సార్ ఇప్పుడు మేమ ఎవరిమీద కేసులు బుక్ చేయాలో, ఎలా చెయ్యాలో మీరే చెప్పండి" అన్నాడు.

"నో కేస్ మైడియర్ ఇన్‌స్పెక్టర్! మేం ఇద్దరం నా కార్లో వెళ్లిపోతాం! ఇఫ్ యూ డోంట్ మైండిట్ ఈ కారును ఏదన్నా గ్యారేజ్ చూసి పంపించేసి రేపు బాగుచేయండి బిల్లు పంపండి. ఇందు నా విజిటింగ్ కార్డు" అంటూ అతని భుజం నిమిరి ఐదువందల నోటిచ్చి తన కార్లో భార్యను తీసుకుని ఇంటికెళ్లిపోయాడు. పోలీసులు కారును గ్యారేజికి పంపే ప్రయత్నంలో నిమగ్నులయ్యారు.

డామేజ్ అయిన కారు గ్యారేజ్‌నుంచి రాంబాబు ఇంటికి వచ్చింది. నాలుగువేల రూపాయల పాత ఫియెట్‌కి రిపేరింగ్ పెట్టుబడి అయినట్టు బిల్ తీసుకువచ్చి హిట్లర్ చేతిలో పెట్టాడు గ్యారేజ్ యజమాని. వచ్చిన అతనికి టిఫిన్, టీలు పెట్టి వనజ మర్యాదలు చేసింది. ఆ భార్యాభర్తల్లో ఎవరూ రిపేరింగ్‌కైన కారు తాలూకు వివరాలు అడిగిన పాపాన పోలేదు. ఆలస్యం చేయకుండా రాంబాబు ఆ సొమ్ము మెకానిక్ షెడ్ యజమాని చేతిలో పెట్టాడు. ఆనందంగా అతగాడు నమస్కారం పెట్టి వెళ్లిపోయాడు. ఒకరోజున వనజ రాంబాబు గదిలో ఉన్న క్యాష్‌బాక్స్‌లోంచి ఇరవైవేలు తీస్తూ భర్తకి కనిపించింది. రాంబాబు భార్య దగ్గరకు వెళ్లాడు. ఏవిటిది అన్నట్టు చూశాడు.

కొంచెంకూడా జంకలేదు వనజ. భర్తవైపు తిరిగి అతని బుష్‌షర్ట్ కాలర్ సర్ది బుగ్గలో పొడుస్తూ

"డార్లింగ్ కొద్దిగా తలకు రంగువేసుకుని ట్రిమ్‌గా ఉంటే మీరు అచ్చుగుద్దినట్టు హిందీసిన్మాలో హీరోలాగుంటారు" అంది.

ఈ డబ్బు దేనికి తీసినట్టు అన్నట్టు కళ్లు ఎగరేశాడు. రాంబాబు షర్టు బటన్స్ తీస్తూ పెడుతూ

"నా రెండు గాజులూ మొన్న అవసరం వచ్చి సేట్ కొట్లో తాకట్టు పెట్టాను అవి విడిపించుకోవాలి. మా మహిళామండలి వాళ్లు మీ గాజులేమయ్యాయి అని రోజూ గుచ్చి గుచ్చి అడుగుతుంటే తల కొట్టేసినట్టవుతోంది" అంటూ కంట్లో ఏదో నలకపడినట్టు నలిపేసింది, రాంబాబు ఇంక వనజను వివరాలు అడగకూడదని వెనక్కి తిరిగి ఏదో పని ఉన్నట్టు అక్కణ్నుంచి వెళ్లిపోయాడు.

సేట్ కొట్టు దగ్గర డబ్బు జమచేసి, బేంగిల్స్ తీసుకుని వనజ కారు దగ్గరకొచ్చింది, రూపారాణి అని పేరుమార్చుకున్న అప్పాయమ్మ, ఆమె భర్త చెంగల్వారావు ఇద్దరూ పనుండి అటువైపు వచ్చారు. వనజ వారిని చూసి

"హాయ్...రాణీ ఆంటీ!" అంటూ విష్ చేసింది. రూపకి తన భర్త ముందు తనని వనజ ఆంటీ అని పిలిచినందుకు అంతులేని కోపం వచ్చింది. ఈమె రాంబాబు గారి రెండోభార్య. పట్టుమని పాతికేళ్లయినా లేని పడుచుపిల్లని సన్నాయినొక్కులు నొక్కింది, చంగల్వరావు భార్యని పొడుస్తూ

"నాకు పరిచయం చేయకూడదా ఎవిటివో పెళ్లాన్ని. ముద్దమందారంలాగుంది. ముందు చనిపోయిన భార్యకన్నా ఈ పిల్ల అందాలబొమ్మ. అదీగాక బొద్దుగా ఆరోగ్యంగా ముద్దుగా హేండ్‌సమ్‌గా ఉంది" అంటూ లొట్టలు వేయసాగాడు.

నెమ్మదిగా "మీరు మూస్తారా ...నోరు! అక్కడ ఇంటిలో పనిమనిషితో సరసాలాడినట్టు ఈమెతో జోకులేస్తే పళ్లు రాలగొడుతుంది. బుద్ధిగా ఉండండి. హాయ్ వనజా. ఒక్కరే వచ్చేరే హిట్లర్ రాంబాబుగారు రాలే?" అని అడిగింది

"లేదు మేడమ్! క్యాంప్‌కెళ్లారు"

"ఎప్పుడొస్తారు?

"రెండ్రోజులు పట్టొచ్చు"

"అరే మీకు తెలీదా! ఈ సంవత్సరం మన ఐలెండ్ మహిళా మండలి ఉత్తమజంట ఐలెండ్ కపుల్‌గా మీ దంపతుల్ని ఎన్నిక చేసింది. మొన్న మీరు మీటింగుకి రాలేదు. వస్తే తెలిసేది. వచ్చే సోమవారమే ఫంక్షన్. ఆ రోజు మీ శ్రీవారిని ఎన్ని పనులున్నా పోస్ట్‌పోన్ చేసుకొమ్మని తప్పక తీసుకురావాలి సుమండి. లేకపోతే థ్రిల్లే ఉండదు" అంది అప్పాయమ్మ ఉరఫ్ రూపారాణి.

తనుకూడా ఆడాళ్ల సంభాషణలో పాల్గొందామని చెంగల్వారావు

"అవును రాంబాబుగారికి ఈవిడకు ఉత్తమ కపుల్‌గా మీ మహిళా

మండలి బహుమతి ఇచ్చి దాని జన్మ ధన్యం చేసుకుంది" అన్నాడు.

"థ్యాంక్యూ..అంకుల్" అంది చెంగల్వారావును వనజ. తిరిగి ఆ భార్యాభర్తలిద్దరూ ఖంగు తినక తప్పలేదు. భార్య అప్పాయమ్మ వైపు అదోలా చూశాడు. కారు స్టార్ట్ చేసి వెడుతూ చెయ్యి ఊపుతూ

"ఒకె బై.. అంకుల్! ఆంటీ వస్తా!" అంటూ దూసుకుని ముందుకు వెళ్లిపోయింది. మహిళామండలి ప్రెసిడెంటు గాయత్రి భర్త గరుడాద్రి. అప్పాయమ్మ అనే పేరును రూపారాణిగా మార్చుకున్నామె భర్త చెంగల్వారావుల దృష్టి వయస్సులో ఉన్న హిట్లర్ రాంబాబు పెళ్లాం వనజ మీద పడింది. రాంబాబు ఇంటి దగ్గర లేడన్న సంగతి ఇద్దరూ తెలుసుకున్నారు. అలాగని కూడబలుక్కున్నది కాదు.

ఆరోజు ఆదివారం గరుడాద్రి ప్రొద్దునే వనజ ఇంటికి ఫోన్ చేశాడు. వనజ అప్పుడే బాత్రూంలోంచి తిరిగొచ్చి ఫోన్ ఎత్తి

"హూ ఆర్ యూ!" అని అడిగింది,. నేను గరుడాద్రిని అనగానే వనజ రెస్పాండ్ అవుతున్నట్టుగా చెప్పంకుల్ అంది. ఆమె సమాధానం వినగానే అతని ఉత్సాహం సగం చచ్చిపోయింది.

పదిన్నర ప్రాంతానికి మీ ఇంటికొస్తాను. నేను నీకు అంకుల్నేవిటి ఇప్పుడు నా వయస్సు జస్ట్ థర్టీ ఫైవ్ రీచ్ అయిందన్నాడు ఫోన్ పెట్టేస్తూ. అప్పాయమ్మగారి భర్త చెంగల్వారావు భార్య బాత్రూంలో స్నానం చేస్తూందని గ్రహించి వనజకి ఫోన్ రింగ్ చేశాడు. పనిమనిషి ఫోన్ ఎత్తింది. హలో అనగానే రావు గ్రహించాడు.

"నువ్వు పనిమనిషివా! వనజని పిలు" అన్నాడు.

"అమ్మా! మీకే" అంటూ వనజ చేతిలో పెట్టింటి ఫోను. వెంటనే హలో ఎవరు ని ప్రశ్నించింది. "నేను మొన్న ఆ షరాబు కొట్టు. అదే సేఠ్ కొట్టు దగ్గర రాణి హజ్బెండ్ని జ్ఞాపకం వచ్చిందా! థేంక్‌గాడ్!" అన్నాడు.

"హల్లో రావ్ అంకుల్! హౌఆర్యూ?" అంటూ ప్రశ్నను సంధించింది.

'ఫైన్ పదిన్నరకు మీ ఇంటికొస్తాను. ఉంటారు కదూ. వేరే ఎంగేజ్‌మెంట్స్ ఏమీ లేవు కదా" అంటూ ఫోన్ పెట్టేశాడు చెంగల్వారావు.

ఇంటి దగ్గర వనజ టీవీ చూస్తూ కాలక్షేపం చేస్తోంది. వాళ్లిద్దరూ ప్రత్యేకంగా ఫోన్లు చేసి ఎందుకొస్తున్నారనేది అర్థం కాకుండా ఉంది. గోడగడియారం ట్రింగ్...ట్రింగ్ మంటూ పదిగంటలు కొట్టింది. పనిమనిషి టీ తెచ్చిస్తే ఆ టీ తాగి గుట్కా పాకెట్ చించి నోట్లో పోసుకుంది. మరో పదిహేను నిమిషాలకు ఎవరో బటర్ నొక్కినట్టు శబ్దం వినిపిస్తే తనే వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా గరుడాద్రి. గెస్ట్ రూమ్‌లో పేపర్ చూస్తూ ఉండమంది. అతగాడు అక్కడే కూర్చుని పేపర్ చదువుతూ ఉండిపోయాడు. మరో పావుగంటలో చెంగల్వారావు కూడా అక్కడికొచ్చాడు. తనకు ముందే ఆ గదిలో కూర్చున్న వ్యక్తిని చూసి అతను గరుడాద్రిగా పోల్చుకుని విష్ చేశాడు చెంగల్వారావు. ఆ ఇద్దరిమధ్యా పదిమినిషాలు మాటలు మళ్లీ కరువయ్యాయి, ఫార్మాలిటీకోసమో. ఆత్మీతతో తెలుసుకోవాలనో పరస్పరం మీరెందుకొచ్చారంటే మీరెందుకొచ్చినట్టు అన్న రెస్పాన్సే వచ్చింది. అందుకని ఒకరంటే రెండోవాడు నేను అందుకేనన్నాడు. అక్కడితో అసలు రంధి ప్రారంభమయింది. ఛఛ ఇంత ఇనేడీసెంట్‌గా ఈమె బీహేవ్ చేస్తుందా డామిట్ అనుకున్నారిద్దరూ. లోపలికి నేను ముందు వెడతానంటే, నేను ముందు వెడతానని గరుడాద్రి తన ప్రియార్టీ చెప్పి తలుపు తీసి లోపలికి వెళ్లబోయాడు. అతనిని వెంటనే వెనక్కి లాగి చెంగల్వారావు



నాకామె బాగా క్లోజ్. నేను ముందు వెడతానని అరిచాడు. అవేం తనకు పట్టనట్టు మంచి కామెడీ సీరియల్ ఇంగ్లీషుది చూస్తూ వనజ టీవీని అతుక్కుపోయింది. కోపతాపాలు పెరిగి ఆ ఇద్దరూ అరుచుకున్నారు. తిట్టుకున్నారు. గొడవ చివికి చివికి గాలివానలాగ పెరిగి ఒకర్నొకరు గెంటుకుని చొక్కాలు చింపుకున్నారు. ఏదో అనుమానం వచ్చి పనిమనిషి అక్కడికొచ్చి పరిస్థితి గమనించింది. తిరిగి వనజ దగ్గరకెళ్లి

"అమ్మా ఆళ్లెవరో కొట్టుకు సత్తన్నారు. ఎందుకో తెలవదు!" అంది అయోమయంగా వనజ

"నాకూ తెలియదే! ఎందుకొచ్చినట్టో! నాతో పనేంటో!. అయిన వెళ్లి ఒక్కసారి చూసొస్తే పోలే!"

అంటూ లేచి వనజ తమ గెస్టురూంలోకి వచ్చింది. ఆయాసం గరుడాద్రి. చెంగల్వారావులు ఒకర్నొకరు చంపుకుతినేలా పందె కోళ్లలా కొరకరా కోపంగా చూసుకుంటున్నారు.

"ఏవిటంకుల్స్! ఏమయ్యింది?" అని అమాయకంగా ప్రశ్ని చింది. ఇద్దర్నుంచీ సమాధానం రాలేదు. ఎడంకాలి జోడు లూ చేసి పాదం కింద దురదపెడితే వనజ దాన్ని చేతిలోకి తీసిం గోక్కోవాలని సంశయిస్తూ ఆగిపోయింది. అంతే. ఆ ఇద్దరూ తప్ప చేసిన వాళ్లలా ఖంగారుగా కుర్చీల్లోంచి లేచి నమస్కరిస్తూ

"సారీ వనజా!..ఐయామ్ ఎక్స్ట్రీమ్‌లీ సారీ నీ గురిం తప్పుగా ఏదో ఊహించుకుని వచ్చాం" అంటూ ఇద్దరూ ఒకే స్పందిస్తూ గరుడాద్రీ. చెంగల్వారావులిద్దరూ అక్కణ్ణుంచి గేట దాటి పారిపోయారు.

ఐలెండ్ మహిళామండలి తరపున ఏటేటా ప్రకటించే ఉత్తమ ఐలెండ్ కపుల్ పురస్కారానికి కోనసీమలోని ఐలెండ్ ప్రాంతాని చెందిన వనజ, హిట్లర్ రాంబాబులను ఆదర్శదంపతులుగ ఘనంగా సత్కరించేందుకు మహిళామండలి సన్నద్ధమయింది ఏర్పాట్లు జోరుజోరుగా సాగిపోతున్నాయి, ఎందుకనో అప్పాయ మ్మగారు(రూపారాణి) మగడు చెంగల్వారావు, గాయత్రిగారి భ గరుడాద్రి ఆ ఫంక్షన్‌కి రాలేదు. జరగబోయే ప్రోగ్రాం గురిం ముందే చాలాసార్లు వారికి మెసేజ్‌లు పంపించారు. గుర్తు లే రాలేదో, రాంబాబు భార్య గురించి ఏదేదో ఊహించుకుని భంగ డ్డందుకు సిగ్గులో మొకం చెల్లక రాలేదో తెలియని పరిస్థితి. గౌర నీయులైన గాయత్రి రూపారాణి (అప్పాయమ్మ)లను అడిగి వా భర్తలు ఎందుకు రాలేదో తెలుసుకుందామని వనజ దగ్గరకెళ్లింది. మొదట తమ ప్రెసిడెంట్ గాయత్రిని "ఆంటీ! అంకుల దుకు రాలేదు!" అని ప్రశ్నించింది. నాకేం తెలీదన్నట్టు మౌనంగా ఉండిపోయింది. అప్పాయమ్మని "రూప రాణి ఆంటీ! అంకుల్ వస్తారనుకున్నాను. ఎందుక రాకుండా పోయారు. మీరుగాని రావద్దన్నారా? అంటూ నిలదీసింది వనజ. దానికి రూపారా కోపారాణి అవతారం ధరించినట్టుగా మొఖ చిట్లిస్తూ "ఏమో నాకేం తెలుసు! అంటూ సైలె ట్టుగా ఉండిపోయింది. మిగిలిన సభ్యురాండ్రు వా తాలూకు భర్తలు. వారి తాలూకు బంధువులు. పిల్లలె దరో ఆ కార్యక్రమానికి వచ్చారు. ఫంక్షన్ గ్రాండ్‌గా సె బ్రేట్ చేసుకుంటున్నారు. జరిగిన సత్కారానికి హిట్లర్ రాంబ బును అతని తరపున నాలుగు మాటలు మాట్లాడమన్నారు మహిళ మండలి వారు. రాంబాబు గొంతు సవరించుకుని "మగాడు గ్లాసుల పోసిన విస్కీలాంటివాడయితే. భార్య అందులో కలుపుకునే ఐసుముక లాంటిది" అని జోక్ కట్ చేశాడు. అంతే ఆడియన్స్ చప్పట్లు, ఒక నవ్వులు, వనజ భర్తని కూర్చోమని మైక్ అందుకుని తీవ్రంగానే

"నేటి సొసైటీలో ఆడది వంటఇంటి కుందేలూ కాదు. మగాడి వంశాభివృద్ధి అనే పేరుతో పిల్లలని కనిచ్చే యంత్రమూ కాదు ఆమెకూ వ్యక్తిత్వం ఉంది. స్త్రీ స్వేచ్ఛకోసం పరితపిస్తే పురుషాధిక సమాజం తప్పుపడుతుంది. ఆడది ఎర్రగా బుర్రగా ఉంటే చాలు ఆ మగజాతి లొంగదీసుకోవాలని, తమ కోర్కె తీర్చుకోవాలని ప్రయత్ని స్తుంది. అది తప్పు. మా దాంపత్య జీవితంలో వెలుగునీడల ఉండొచ్చు. కానీ అపశ్రుతులు మాత్రం లేవు. కంగ్రాట్స్ ఎవ్విరిబడీ నా మాటలు విన్నందుకు" అని కూర్చుండిపోయింది. సభలో చప్పట్ల మార్మోగాయి. ఈమెలో ఇంత ఎమోషన్ ఉన్నట్టు ఎప్పుడూ గమని చలేకపోయామని ఆనందించింది సాటి మహిళాలోకం.